ఇందిరాగాంధీకి ఘన నివాళులు



మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీకి నివాళులర్పిస్తున్న టీపీసీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తదితరులు

చంపాపేట, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): భారతదేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతిని శుక్రవారం టీపీసీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి ఆయనతో పాటు పలువురు సేవాదళ్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకురాలు, దేశ ప్రగతికి మార్గదర్శకులు ఆమె అని జితేందర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్‌లో...

చంపాపేట డివిజన్‌లోని కర్మన్‌ఘాట్‌లో ఇందిరాగాంధీ వర్ధంతి, సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి ఈపూరి బద్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆల వెంకట్‌రెడ్డి, గోపాల్ ముదిరాజ్, అనసూయగౌడ్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్, భార్గవ్‌చారి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ముసారాంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు గౌర దేవేందర్, బొక్క మధుసూదన్‌రెడ్డి, తదితరులు



హయత్‌నగర్‌లో పటేల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నవ జీవన్‌రెడ్డి



రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ప్రారంభిస్తున్న వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి

ఉక్కు మనిషి పటేల్

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



రింగ్ రోడ్డు నుంచి కొత్తపేట చౌరస్తా వరకు రన్ ఫర్ యూనిటీలో డీసీపీ అనురాధ, పోలీసు అధికారులు

హయత్‌నగర్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ఐక్యతా ప్రతిజ్ఞను చేయించారు. హయత్‌నగర్ పోలీసులు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మండల పరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐ నాగరాజుగౌడ్, జాతీయ కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్: నాగోల్ పోలీసుల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏకతా దివస్ నిర్వహించారు. రాచకొండ పోలీసు కమిషనర్, సుధీర్‌బాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ ఆనంద్‌నగర్ చౌరస్తా నుంచి 'రన్ ఫర్ యూనిటీ' నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి 2కే రన్ చేపట్టారు.

ఇనాంగూడ బ్రిడ్జి నుంచి ర్యాలీ

అబ్దుల్లాపూర్‌మెట్ : అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ఇనాంగూడ బ్రిడ్జి నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, ఎస్ఐ మాధవ్, బాద్యనాయక్, ప్రియాంకరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులపై ప్రత్యేక దృష్టి: కార్పొరేటర్ శ్వేతారెడ్డి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి

సైదాబాద్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో నూతన రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని ఐఎస్ సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి అన్నారు. శుక్రవారం సింగరేణి బస్తీలో రోడ్డు పనులను పరిశీలించారు. వర్షాల కారణంగా పాడైన రోడ్లను యుద్ధ ప్రాదిపదికన వేసేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. పనులు వేగవంతంగా, నాణ్యతతో చేసే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుకర్ రెడ్డి, శంకర్ నాయక్, దశరథ తదితరులు పాల్గొన్నారు.



ఇన్ఫర్‌మేషన్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నవ జీవన్‌రెడ్డి

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

హయత్‌నగర్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ డివిజన్ ఇన్ఫర్‌మేషన్ కాలనీలో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు, వీధి దీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధితో పాటు మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సుబ్రమణ్యం, రమేష్, శోభన్‌కుమార్, కృష్ణబాబు, రమణ, వెంకటేశ్వర్‌రావుతో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



భావన శ్రీనివాస్‌తో కలిసి ప్రజలకు ఔషధ మొక్కలను పంపిణీ చేస్తున్న వనస్థలిపురం ఏసీపీ పల్లె కాశిరెడ్డి

ఔషధ మొక్కల పెంపకం.. ఆరోగ్యానికి మేలు: ఏసీపీ

వనస్థలిపురం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో ముఖ్యమని, ప్రధానంగా ఔషధ మొక్కల పెంపకం ఆరోగ్యానికి ఎంతో మేలని వనస్థలిపురం ఏసీపీ పల్లె కాశిరెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ గణేష్ టెంపుల్ సమీపంలోని 'మొదటి ముద్ద' వద్ద శుక్రవారం హెచ్ఎండీఏ సహకారంతో జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఔషధ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ కాశిరెడ్డి ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు భావన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఔషధ మొక్కల పంపిణీలో భాగంగా ఉసిరి, తులసీ, మారేడు, కలబంధ, ఇన్సులిన్, అశ్వగంధ, రణపాల, గోరింటాకు వంటి 17 రకాల ఔషద మొక్కలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో శ్రీరంగనాథ్, గాంధీ, రామలింగేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా ఎంపీ మల్లురవి, బాబా ఫసీయుద్దీన్‌తో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి - చాదర్‌ఘాట్, ఆంధ్రజ్యోతి

ఇంజనీరింగ్ వ్యవస్థలో భారీమార్పులు

టీజీఎస్పీడీసీఎల్ మాస్టర్‌ప్లాన్ సీఈ నరసింహ స్వామి



మాట్లాడుతున్న సీఎండీ ముషారఫ్ ఫారూఖీ, హాజరైన డైరెక్టర్లు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): 36 ఏళ్లలో విద్యుత్ ఇంజనీరింగ్ వ్యవస్థలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయని టీజీఎస్పీడీసీఎల్ మాస్టర్‌ప్లాన్ చీఫ్ ఇంజనీర్ (సీఈ) నరసింహ స్వామి అన్నారు. సైదాబాద్ రెడ్ హిల్స్ ప్యాప్సీభవన్‌లో శుక్రవారం నర్సింహస్వామి పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. పదేళ్లక్రితమే గ్రేటర్‌లో దక్షిణ డిస్కం స్కాడా విభాగం అందుబాటులోకి తీసుకువచ్చి ప్రధాన నగరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 24 గంటల నిరంతర విద్యుత్‌తో రాష్ట్రాభివృద్ధిలో వేగం పెరిగిందన్నారు. ఈ సందర్భంగా దక్షిణ డిస్కం సీఎండీ ముషారఫ్ ఫారూఖీ, డైరెక్టర్లు శివాజీ, చక్రపాణితో సీనియర్ సీఈలు ఆనంద్, కామేష్, భిక్షపతిలు సీఈని సన్మానించారు. సీఎండీ మాట్లాడుతూ కష్టపడి పని చేసే ఉద్యోగులను సంస్థ ఎప్పుడు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందన్నారు. విద్యుత్‌రంగంలో ఉత్తమ ఇంజనీర్ గా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని సీఈని పలువురు అభినందించారు.

పిల్లలకు ట్రాఫిక్‌పై శిక్షణ

కొత్తపేట, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ రూల్స్‌పై అధికారులను ప్రశ్నలడుగుతూ చిన్నారులు శుక్రవారం పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కులో సందడి చేశారు. రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఏఎస్ఐ సోమ్‌నాథ్, సేఫ్టీ ట్రెయినర్ వారికి లెక్చర్ హాల్‌లో యానిమేషన్ చిత్రాలు, రైమ్స్, నిబంధనలను పరిచయం చేసే వీడియో క్లిప్స్ ప్రదర్శించారు. మన్సూరాబాద్ ఎడ్యుస్మార్ట్ కిడ్స్ స్కూల్ నుంచి 40 మంది బడి పిల్లలు రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కును సందర్శించారు. విద్యార్థులకు పార్కు గోడలపై గల రంగురంగుల సైనేజీ బోర్డులపై ఉన్న ట్రాఫిక్ నిబంధనలు, జీబ్రా క్రాసింగ్ తదితర రోడ్ సైన్స్ చూపుతూ వివరించారు. పార్కులో ఏర్పాటు చేసిన నమూనా సిగ్నల్స్- లైట్లనూ పిల్లలకు చూపించారు. సైకిళ్లు బైకులపైనా వేళ హెల్మెట్‌ను పెట్టుకోవాలన్నారు. బ్యాటరీ కారులో చిన్నారులను కూర్చోబెట్టి సీటు బెల్టు ఉపయోగాన్ని వివరించారు.





స్ట్రామ్ వాటర్ డ్రైయిన్ పనుల పరిశీలన

చంపాపేట, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ పద్మానగర్‌కాలనీలో రూ.4.69 కోట్లతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైయిన్ నిర్మాణ పనులను శుక్రవారం రంగారెడ్డి జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి ఈపూరి బద్రీనాథ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం ప్రజాపాలనలో పద్మానగర్‌కాలనీ, ఉదయ్‌నగర్‌కాలనీలో స్ట్రామ్ వాటర్ డ్రైయిన్ నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు. నిధుల మంజూరు పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, మధుయాష్కీగౌడ్, జీహెచ్ఎంసీ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు కమిటీ సభ్యులు ఆల వెంకట్‌రెడ్డి, అనసూయగౌడ్, గోపాల్ ముదిరాజ్, బాలకృష్ణ గుప్తా, లక్ష్మణ్‌యాదవ్, భార్గవ్‌చారి, కాలనీ ప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండ.. సీఎం సహాయనిధి



కోనేటి చందనకు ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న రఘువీర్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు సీఎం సహాయ నిధి పథకం ఓ వరమని బీఆర్ఎస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎరుకలనాంచారమ్మ బస్తీకి చెందిన కోనేటి చందన అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందింది. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.1.75లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులకు సంబంధించిన ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే ఆదేశాలతో బాధితురాలికి రఘువీర్‌రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో అందజేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



కొత్తపేట, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ఎల్‌బీనగర్ పీఎస్ పరిధిలోని కామినేని చౌరస్తా వద్ద గుర్తు తెలియని వ్యక్తి (40-45) మృతదేహం లభ్యమయింది. ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్ వివరాల ప్రకారం.. కామినేని చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ కింద ఓ వ్యక్తి పడుకుని ఉన్నాడని, పిలిచినా పలకడం లేదని పీఎస్‌కు సమాచారం అందింది. 108 సిబ్బందిని పిలిపించడంతో అతడు మృతిచెందాడని వారు నిర్ధారించి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడు అడ్డా కూలీ లేదా యాచకుడై ఉండవచ్చని భావిస్తున్నారు.

పోలీసుల రక్తదాన శిబిరం

మన్సూరాబాద్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మిత్ర బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. మన్సూరాబాద్ పరిధిలోని చింతలకుంట ప్రణవి గార్డెన్స్‌లో చేపట్టిన ఈ శిబిరంలో వనస్థలిపురం ఏసీపీ పి.కాశిరెడ్డి, వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్లు టి.మహేష్, బి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ ఆర్ఎన్ఆర్ కాలనీ సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర నాయకుడు అందోజు రవీంద్రాచారి, ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర్ హరిసింగ్ నాయక్, నరసింహ, ప్రసాద్, నవనీత, ఈశ్వర్, నరసింహ, మధు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆస్మాన్‌ఘడ్ డివిజన్ పరిధిలోని మరమ్మతుల కారణంగా శనివారం 11కేవీ ఎల్ఐసీ కాలనీ, ఆనంద్ నగర్, అబ్బాస్ ట్యాంకు, ధర్మవంత్ కాలేజ్, మూన్ స్టార్ ఫీడర్ల పరిధిలోని పరిసర ప్రాంతాలలో ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, ఏబీ కాలనీ. సింగరేణి కాలనీ, మూసారాంబాగ్, చావునీ, నూర్‌ఖాన్ బజార్, సలీమా ఖాతూన్, ఎస్ఆర్‌టీ కాలనీ ఫీడర్ల పరిధిలోని పరిసర ప్రాంతాలలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం వరకు, లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 10.30 గంటల వరకు, వెంకటాద్రి నగర్, టీవీ స్టేషన్ ఫీడర్ల పరిధిలో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు, పూర్ణోదయ కాలనీ, ఎస్‌బీహెచ్, వాహేద్ కాలనీ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 2.30 వరకు, సూపర్‌బజార్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి 3గంటల వరకు, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

కమ్మగూడ ఫీడర్ పరిధిలో..

హయత్‌నగర్: కమ్మగూడ 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఫీడర్ పరిధిలోని కమ్మగూడ ఈస్ట్ సూరజ్ నగర్ కాలనీ, సంపద హోమ్స్, న్యూ సుభాస్ నగర్ కాలనీ, గణేష్‌నగర్-3, రాజ్‌రంజిత్ కాలనీ, కాలనీలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ రాములు తెలిపారు.



